# రాంపురం : గ్రామ ఆర్థిక వ్యవస్థ

పాఠం 9

## కీలక భావనలు

- **వ్యవసాయ కార్యకలాపాలు:** పంటలు పండించటం.
- **వ్యవసాయేతర కార్యకలాపాలు:** చిన్న చిన్న వస్తువుల ఉత్పత్తి, రవాణా, దుకాణాల నిర్వహణ.
- **ఉత్పత్తి కారకాలు:** భూమి, శ్రమ, పెట్టుబడి, వ్యవస్థాపన, సాంకేతిక పరిజ్ఞానం
- **నిర్వహక పెట్టుబడి:** రోజువారీ ఖర్చులు, ముడిసరుకు కొనుగోలు మొదలగు వాటిపై చేసే పెట్టుబడిని నిర్వహక పెట్టుబడి అందురు.
- **భౌతిక పెట్టుబడి (స్థిర పెట్టుబడి):** యంత్రాలు, పరికరాలు, భవన నిర్మాణంపై చేసే పెట్టుబడిని "భౌతిక పెట్టుబడి" అందురు.
- **బహుళ పంటల సాగు:** ఒకే విస్తీర్ణంలో సంవత్సర కాలంలో ఒకటి కంటే ఎక్కువ పంటలను సాగుచేయటాన్ని "బహుళ పంటల సాగు" అందురు.
- **హెక్టారు:** పది వేల చదరపు మీటర్లు.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

**రాంపురంలోని వ్యవసాయ కూలీలకు కనీస కూలీ కంటే తక్కువ కూలి ఎందుకు లభిస్తుంది?**

రాంపురంలో వ్యవసాయ కూలీలు అవసరమైన వారి కంటే ఎక్కువుగా ఉండటం వలన తక్కువ కూలికే పనిచేయటానికి సిద్ధంగా ఉండటం వలన తక్కువ కూలీ రేటు లభిస్తుంది.

**2. ఒకే విస్తీర్ణం ఉన్న భూమి నుంచి ఉత్పత్తిని పెంచటానికి ఉన్న వివిధ పద్ధతులు ఏమిటి? కొన్ని ఉదాహరణలతో వివరించండి.**

**ఒకే విస్తీర్ణం ఉన్న భూమి నుంచి ఉత్పత్తిని పెంచటానికి ఉన్న వివిధ పద్ధతులు: i. బహుళ పంటల సాగు**

**ii. హరిత విప్లవం**

ఉదాహరణ:

రాంపురంలో బాగా అభివృద్ధి చెందిన నీటి పారుదల వ్యవస్థ ఉన్నందు వల్ల రైతులు సంవత్సరంలో ఒకే విస్తీర్ణం ఉన్న భూమిపై మూడు పంటలు సాగు చేస్తున్నారు.

మా గ్రామంలో రసాయనిక ఎరువులను వాడి ఎక్కువ దిగుబడిని సాధిస్తున్నారు.

1. **మధ్యతరగతి, పెద్ద రైతులకు వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడి ఎలా సమకూరుతుంది? చిన్న రైతులకూ వీళ్ళకు మధ్య ఉన్న తేడా ఏమిటి?**
   - i. **మధ్య తరగతి, పెద్ద రైతులకు వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడి తమ పొదుపు నుండి గానీ, బ్యాంకుల నుండి గాని సమకూరుతుంది.**
   - ii. **కానీ చిన్న రైతులుకు వ్యవసాయానికి కావలసిన పెట్టుబడి కోసం పెద్ద రైతులు లేదా వడ్డీ వ్యాపారస్థులపైన ఆధారపడతారు.**
2. **ఏ షరతులు మీద తేజ్‌పాల్ నుంచి సవిత అప్పు పొందింది? తక్కువ వడ్డీకి బ్యాంకు నుంచి రుణం లభిస్తే సవిత పరిస్థితి భిన్నంగా ఉండేదా?**
   - i. సవిత ఒక చిన్న రైతు. ఆమె దగ్గర డబ్బులేకపోవడం వల్ల తేజ్‌పాల్ అనే పెద్ద రైతు దగ్గర నాలుగు నెలల్లో తిరిగి ఇవ్వాలన్న షరతు మీద ఎక్కువ వడ్డీకి(36%) రూ.6000 అప్పుగా పొందింది.
   - ii. సవిత కోత సమయంలో రోజుకు వంద రూపాయల కూలీకి తేజ్‌పాల్ పొలంలో పని చేయడానికి అంగీకరించాల్సి వచ్చింది.
   - iii. అదే వ్యవసాయ రుణం బ్యాంకుల నుంచి లభిస్తే సవితకు వడ్డీ చాలా స్వల్పంగా (10%) నకు రూ.6000 అప్పుగా అభించేది. తక్కువ కూలీ రేటుకు కోతల సమయంలో పని ఒత్తిడితో తేజ్‌పాల్ పొలంలో పని చేయాల్సిన అవసరం వుండేది కాదు.
3. **మీ ప్రాంతంలోని పెద్ద వాళ్లతో మాట్లాడి గత 30 సంవత్సరాలలో సాగు నీటి విధానంలోనూ, వ్యవసాయ పద్ధతులలోనూ వచ్చిన మార్పుల గురించి ఒక నివేదిక రాయండి.**

www.digitalsocialteacher.in

i. గతంలో సాగునీటి కోసం బావులు, చెరువులు మీద ఎక్కువ ఆధారపడేవారు. కాని ప్రస్తుతం బోరు బావులు పైన ఎక్కువుగా ఆధారపడుతున్నారు.

ii. గతంలో సాంప్రదాయ పద్దతులను అనుసరించి వ్యవసాయం చేయగా, ప్రస్తుతం ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ వ్యవసాయాన్ని చేస్తున్నారు.

4. ఉత్పత్తికి భూమి కాకుండా శ్రమ కొరతగా ఉండే పరిస్థితిని ఊహించుకోండి. అప్పుడు రాంపురం కథ ఇందుకు భిన్నంగా ఉండేదా? ఎలా?

i. ఉత్పత్తికి భూమి కాకుండా శ్రమ కొరతగా ఉంటే అప్పుడు రాంపురం కథ భిన్నంగా ఉండేది.

ii. ఏ విధంగా అంటే — శ్రామికులకు కూలీ ఎక్కువ లభించేది. ఆధునిక పద్ధతులతో వ్యవసాయం ఎక్కువుగా చేయవలసి వచ్చేది.

5. సాయిపూర్, మజాలి అనేవి ఉత్తర బీహార్‌లోని రెండు గ్రామాలు. రెండు గ్రామాలలోని 850 కుటుంబాల నుంచి 250 కంటే ఎక్కువ మగవాళ్లు పంజాబ్, హర్యానా గ్రామీణ ప్రాంతాలలో, ఢిల్లీ, ముంబై, సూరత్, హైదరాబాద్, నాగపూర్ వంటి నగరాలలో పనిచేస్తున్నారు. గోసాయిపూర్, మజాలి గ్రామాల నుంచి వలస వెళ్లిన వాళ్లు ఆయా ప్రాంతాలలో ఏ పని చేస్తారో రాయండి.

i. సాధారణంగా గ్రామ ప్రాంతాల నుంచి ఎక్కువగా మగవాళ్లు నగరాలకు పనికోసం వలస పోతుంటారు. గ్రామీణ ప్రాంతంలో కేవలం పరిమిత కాలంలో మాత్రమే వ్యవసాయ పనులు లభ్యం అవుతాయి. ఉపాధి కోసం శ్రామికులు సమీప నగరాలకు ఎక్కువగా వలస పోతారు.

ii.వారు అక్కడ భవన నిర్మాణ కార్మికులుగా, చిన్న వర్తకులుగా పనిని పొందుతుంటారు.

6. ఉత్పత్తి ప్రక్రియలో ''భూమి'' అన్న దానిని అర్థం మరొకసారి చదవండి. వ్యవసాయం కాకుండా ఇతర ఉత్పత్తి ప్రక్రియలలో భూమి ముఖ్యమైన అవసరంగా ఉన్న మరొక మూడు ఉదాహరణలు ఇవ్వండి.

i. ప్రజలకు అవసరమైన వస్తువులు, సేవలను అందించడమే ఉత్పత్తి ఉద్దేశం.

ii. వస్తూత్పత్తికి మొదటిగా భూమి, నీళ్లు, అడవులు, ఖనిజాలు వంటి సహజ వనరులు కావాలి.

iii. ఉత్పత్తి పెంచడంతో భూమి మీద సహజ వనరులపై ఒత్తిడి పెరిగింది. ఉత్పత్తి పద్ధతులను సమీక్షించి వనరులను సుస్థిర విధానంలో ఉపయోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

iv. మార్కెట్ల నిర్మాణం కోసం, రోడ్లు, రవాణా మొదలైన మౌలిక సదుపాయాల కల్పనకు ఉత్పత్తి తప్పని సరి. వీటి కోసం పట్టణ ప్రాంతంలో అవసరం ఏర్పడుతుంది.

7. **ఉత్పత్తికి, ప్రత్యేకించి వ్యవసాయానికి అవసరమైన నీరు ఒక సహజ వనరు. ఇప్పుడు నీటిని పొందటానికి, దీని వినియోగానికి ఎక్కువ పెట్టుబడి అవసరమవుతుంది. ఈ వాక్యాలను వివరించండి.**

   i. విద్యుత్ శక్తితో నడిచే బోరు బావుల ద్వారా తేలికగా ఎక్కువ విస్తీర్ణానికి సాగునీటిని అందించవచ్చు.

   ii. భారతదేశంలో అన్ని గ్రామాలకు సాగునీటి సదుపాయం లేదు. సాగు నీటి విస్తీర్ణంలో 40 శాతం కంటే తక్కువ విస్తీర్ణానికి సాగు నీటి సదుపాయం ఉంది.

   iii. భారతదేశం అంతటా సాగునీటికి ముఖ్యంగా భూగర్భ జలాల మీదే ఆధారపడి ఉన్నారు. ఫలితంగా దేశవ్యాప్తంగా భూగర్భజలాలు గణనీయంగా పడిపోతున్నాయి.

   iv. సాగునీటికై రైతులు డీజిలు, విద్యుత్తు కై ఎక్కువగా పెట్టుబడులు పెట్టాల్సి వస్తుంది.

8. **పట్టణ ప్రాంతాలలో వస్తువుల ఉత్పత్తికి కూడా భూమి అవసరం. గ్రామీణ ప్రాంతంలో భూవినియోగానికి, దీనికి తేడా ఏమిటి?**

   పట్టణ ప్రాంతాల్లో వస్తువుల ఉత్పత్తికి కూడా భూమి అవసరం కానీ ఇది గ్రామీణ ప్రాంత అవసరాలకు భిన్నంగా వుంది. పరిశ్రమ స్థాపనకు, రవాణా కోసం భూమి అవసరమవుతుంది.

www.digitalsocialteacher.in

Prepared by:
**Rambabu Sunkari**
SA(SS)
ZPHS, Garudabilli
Vizianagaram Dt